అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 257 | 29-10-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవ ంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడి హట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచ నాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి లిపేర్ చేసి వినియోగ ంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణా ళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

- 80 టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

2 లో..





## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

- అధికారంలోకి రాగానే అమలు
- బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల
- మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

2 లో..

## మావోయిస్టులకు భారీ దెబ్బ

- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

2 లో..



మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు ఆజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు.

## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

### లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా

### జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర



ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

## శృంగేరీ పీఠాధిపతిని కలుసుకున్న సిఎం రేవంత్

### వేములవాడ ఆలయ విస్తరణపై చర్చలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ పర్యటనలో ఉన్న శృంగేరీ పీఠం ఆచార్య శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామిని సిఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్÷–తో కలసి శంకరమఠంలో వేంచేసి వున్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో వేములవా డ ఆలయ పునరుద్ధరణ పనులపై చర్చించారు. సంప్రదాయ దు స్తుల్లో వెళ్లి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సిఎం కు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు.





## హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పొన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్

2 లో..

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టికెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20 శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి

4 లో..

ప్రపంచ సినీ పరిశ్రమకు హైద రాబాద్ నగరం వేదిక కావాలనేది తన సం కల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసు ఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.





2 లో..

## ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

## 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

## చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగ ంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాల యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

### పలువురు అగ్రనేతల లొంగుబాటు

### డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు

### పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు

### లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

### ఎయిరిండియా బస్సుకు అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్‌ఎఫ్‌ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.

# హరీష్ రావుకు పితృవియోగం

### తండ్రి సత్యానారాయణ కన్నుమూత

### బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్

### కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి

### మంత్రులు పోన్నం తదితరుల నివాళి

### సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును



ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళులర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేశ్



గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

### అధికారంలోకి రాగానే అమలు

### బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల

### మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా




కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చ ని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చున్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

### పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం

### జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు

### ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు

### జాగృతి జనంబాటలో కవిత డిమాండ్

మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి

సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్టుల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్-ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.



తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం

### ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర

### టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన

**విజయవాడ,**

ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు. ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్ఐసిని బలిచేస్తున్నారని అన్నారు

# తిరుమలలో మంచు దుప్పటి

### ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు



**తిరుమల,**

మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు. పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్

### కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం

### తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు


### గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు

**విశాఖపట్నం,**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు



ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే




సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు. తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

### పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల

### మరింతగా తగ్గుతుందన్న అంచనాలు

**హైదరాబాద్,**



దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

### మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

**అమరావతి,**



మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే



ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పత్తిరైతులకు శుభవార్త

### నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు

### పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం

### వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,**

రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !

**బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం.**

పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్–నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో్ ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం



ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**టికెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం**

**ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు**

**ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే**

**సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, అక్షర కలం,

ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.















అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## శ్రేయస్ అయ్యర్ పక్కటెములకు గాయం

సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ షాట్ ఆడగా అది మిస్‌టైమింగ్ కావడంతో బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి బ్యాక్‌కి పరిగెత్తిన శ్రేయాస్ అయ్యర్.. డైవ్ చేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే సమయంలో శ్రేయాస్ బలంగా నేలను గుద్దుకోవడంతో.. అతడి పక్కటెముకలకు గాయమైంది. ఫిజియో వచ్ చూడగా.. శ్రేయాస్ తీవ్రమైన నొప్పితో బాధపడుతుండడంతో గ్రౌండ్ నుండి వెళ్లిపోయాడు. ఇక వెంటనే బీసీసీఐ వైద్య బృందం శ్రేయాస్‌ను సిడ్నీలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో.. శ్రేయాస్‌కి



అంతర్గత రక్తస్రావం అవుతున్నట్లు రిపోర్టులో వచ్చింది. దీంతో అతన్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు పీటీఐ తెలిపింది. ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయాస్ అయ్యర్ పక్కటెముకల్లో గాయమైంది. రిపోర్టుల్లో అతడికి రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం 2 నుంచి 7 రోజుల పాటు అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటాడు. రక్తస్రావం ఆగి, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు



తీసుకుంటారన్నాడు. మరో బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయస్ అయ్యర్ గాయపడిన వెంటనే టీమ్ డాక్టర్, ఫిజియో ఎలాంటి అవకాశాలను తీసుకోలేదు. వెంటనే అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. లేకపోతే అతడికి ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. శ్రేయస్ అయ్యర్ ఎంతో ధృఢమైన వ్యక్తి.. అతడు త్వరగా కోలుకుని వస్తాడని చెప్పాడు. నిజానికి శ్రేయాస్ అయ్యర్ మూడు వారాల్లో కోలుకుంటాడని మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు అంతర్గత రక్తస్రావం జరుగుతుండడంతో అతడు కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అతడు చాలా కాలం పాటు ఆటకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు.

## ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత్ సన్నద్ధం

### సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి..

### సిరీస్ కు అందుబాటులోకి జస్ప్రీత్ బుమ్రా

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలి 2 వన్డేల్లో కంగారూలు నెగ్గగా, మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతాయి. అదే సమయంలో మధ్యాహ్నం 1:15 గంటలకు అన్ని మ్యాచ్‌ల టాస్ వేస్తారు. ఇటీవల జరిగిన వన్డే సిరీస్ మ్యాచ్‌లు ఉదయం 9:00 గంటలకు మొదలయ్యేవి. టీ20 సిరీస్‌లో ఇండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో కీలకమైన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సిరీస్ కు అందుబాటులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, సంజు శాంసన్, వరుణ్



చక్రవర్తి వంటి స్టార్ ఆటగాళ్లు టీ20 జట్టులో భాగం కానున్నారు. అయితే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకోని కారణంగా టీ20 సిరీస్‌కు అందుబాటులో లేదు. వన్డే సిరీస్‌లాగే టీ20 సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ మార్ష్ వ్యవహరించనున్నాడు. అయితే తొలి రెండు టీ20 మ్యాచ్‌లకు ఆసీస్ జట్టును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆ తర్వాత మూడో టీ20కి వేరే జట్టును, నాల్గవ, ఐదవ టీ20లకు వేరే జట్టును ప్రకటించారు. ఇందులో జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్ అందుబాటులోకి వచ్చారు. అలాగే ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్ కూడా టీ20 జట్టులో ఆడనున్నారు. అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరగనున్న మ్యాచ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుండగా.. గబ్బా వేదికగా చివరి టీ20 షెడ్యూల్ చేశారు. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, టీ20 సిరీస్ లో ఎలాగైనా నెగ్గాలని భావిస్తోంది.

## చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?

వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు



చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్-4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది



నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్లు ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ మార్పు దాదాపు ఖాయమైంది. సంజూ శాంసన్ టీమ్‌ను వీడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో రియాన్ పరాగ్ లేదా మరో స్టార్ ప్లేయర్‌ను మినీ వేలంలో తీసుకుని కెప్టెన్‌గా నియమించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ టీమ్‌లోనే ఉంటే.. అతనే కెప్టెన్‌గా కొనసాగుతాడు.

## దక్షిణాఫ్రికా కెప్టెన్ గా బావుమా

### భారత్‌తో టెస్ట్ సిరీస్ జట్టు ప్రకటన

నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా భారత్ పర్యటనకు వచ్చి 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లను ఆడనుంది. టెస్ట్ సిరీస్‌తో ప్రారంభం కానుంది, దీని మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు జరుగుతుంది. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు భారత్‌తో జరిగే టెస్ట్ సిరీస్ కోసం తమ జట్టును ప్రకటించింది. టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రెండో హోమ్ టెస్ట్ సిరీస్ ఇది, దీనికి ముందు గిల్ అండ్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-0తో గెలిచింది. దక్షిణాఫ్రికా తన చివరి టెస్ట్ సిరీస్‌ను పాకిస్తాన్‌తో 1-1తో ముగించింది, మొదటి మ్యాచ్ పాకిస్తాన్ గెలిస్తే, రెండో మ్యాచ్ దక్షిణాఫ్రికా గెలిచింది. టెంబావుమాతో పాటు కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ, డీ జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హర్మర్, మార్కో యాన్సెన్, కేశవ మహరాజ్, ఎయిడెన్ మార్క్‌రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుసామి, కగిసో రబడా, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినెలు చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 ఎడిషన్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. సొంతగడ్డపై జరిగే సిరీస్‌లు గెలిస్తేనే టీమిండియా ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి. తొలి రెండు ఎడిషన్స్‌లో ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న భారత్.. మూడో ఎడిషన్‌లో తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వరల్డ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికా.. పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత్‌లో గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. నవంబర్ 14 నుంచి కోల్‌కతా, 22 నుంచి గువాహతి వేదికగా టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. వెస్టిండీస్‌తో ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది.

దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు

టెంబా బావుమా (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, జుబైర్ హంజా, కేశవ్ మహారాజ్, రయాన్ రికెల్టన్, టోనీ డి జోర్జీ, సెనరన్ ముత్తుసామి, ట్రిస్టన్ స్టబ్స్, కోర్బిన్ బోష్, కగిసో రబాడా, కైల్ వెరెన్నే, వియాన్ ముల్డర్, సైమన్ హార్మర్.

## రంజీలో సెంచరీతో అదరగొట్టిన కరుణ్ నాయర్-

ఈ ఏడాది జూన్?లో ఇంగ్లాండ్? పర్యటనకు ఎంపికైన టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్, ఇటీవల జరిగిన వెస్టిండీస్ టెస్టు సిరీస్?కు వచ్చేసరికి మళ్లీ జట్టులో స్థానం కోల్పోయాడు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చిన కరుణ్ ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో ఆకట్టుకోలేదు. దీంతో స్వదేశంలో ఈనెల జరిగిన విండీస్? సిరీస్?కు కరుణ్?ను పక్కనపెట్టారు. అయితే తనను జట్టులోంచి తప్పించడం పట్ల కరుణ్ అసంతృప్తిగా ఉన్నాడు. ఈ క్రమంలోనే తాను ఒక సిరీస్? కంటే ఎక్కువే జట్టులో ఉండేందుకు అర్హుడిని అంటూ తాజాగా హాట్ కామెంట్స్ చేశాడు. అలాగే విండీస్?తో జట్టు ఎంపిక సమయంలో తాను సెలక్టర్లతో మాట్లాడినట్లు తెలిపాడు. కరుణ్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. వెటరన్ ప్లేయర్ కరుణ్ ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో అతడు



కర్ణాటకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రస్తుతం గోవాతో జరుగుతున్న మ్యాచ్?లో అతడు తొలి ఇన్నింగ్స్?లో 267 బంతుల్లో అజేయంగా 174 పరుగులు చేశాడు. ఇందులో 14 ఫోర్లు, 3 సిక్స్?లు ఉన్నాయి. ఈ భారీ ఇన్నింగ్స్ అనంతరం కరుణ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు."జాతీయ జట్టులో చోటు కోల్పోయివడం కచ్చితంగా బాధగా ఉంటుంది. రెండేళ్లు నేను ఎదురుచూసినందుకు, కనీసం ఒక సిరీస్? కంటే ఎక్కువే నాకు ఇంకా అవకాశాలు ఇవ్వాలి. జట్టులో కొంతమంది తమ అభిప్రాయాలను నాతో షేర్



చేసుకున్నారు. కానీ అది అంతవరకే. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. అంతిమంగా మన పని పరుగులు సాధించడమే. కానీ నాకు నిజమైన టార్గెట్? ఇంకేం ఉంటుది? నా దేశం కోసం ఆడడమే కోరుకుంటున్నా. ఆ ఛాన్స్ రానప్పుడు, నేను ప్రాతినిధ్యం వహించే జట్టుకే



అత్యుత్తమంగా ఆడుతూ వీలైనన్ని ఎక్కువ విజయాలు అందించాలి" అని కరుణ్ అన్నాడు. ఇటీవల విండీస్?తో సిరీస్?కు జట్టు ప్రకటన అనంతరం కరుణ్?పై చీఫ్ సెలక్టర్ అగార్కర్ కీలక కామెంట్స్ చేశాడు. కరుణ్?ను ఎంపికపై ప్రశించగా, 'ఇంగ్లాండ్ పర్యటనలో కరుణ్? నుంచి మేం ఇంకా ఎక్కువగా ఆశించాం. అతడు నాలుగు టెస్టుల్లో ఒకే హాఫ్ సెంచరీ చేశాడు. మేం అతడికి 15- 20 టెస్టుల్లో అవకాశం ఇవ్వాలని అనుకున్నాం. కానీ ఇలాంటి పరిస్థితుల్లో అది కుదరదు' అని అగార్కర్ అన్నాడు.

# ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28:**

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విజిలెన్స్ వారోత్సవాల సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 27వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తూ అవినీతి, అక్రమాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**వలిగొండ అక్టోబర్ 28 అక్షరకలం:**

విద్యార్థుల పట్ల,హాస్టళ్ల నిర్వహణలో, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మండల పరిధిలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల,బాలికల వసతి గృహాన్ని,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పాఠశాల,కళాశాల విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినుల వసతి,తరగతి గదులను,వంట గదిని,స్టోర్ను తనిఖీ చేశారు.సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థుల సమస్యలపై,పరిసరాల పరిశుభ్రత,డ్రైనేజీ సమస్యలపై ఆరతీశారు.విద్యార్థులకు కోతుల బెడద అధికంగా ఉందని,మూత్రశాలకు తలుపులు లేవని,మంచినీరు సరిగా సరఫరా కావడం లేదని విద్యార్థులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.3 రోజులుగా స్నాక్స్ అందడం లేదని తెలిపారు.దీనిపై వెంటనే ఇంచార్జ్ వార్డెన్ దుర్గాను వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా జిల్లా విద్యాధికారికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియపర్చాలని, విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించాలని వారికి తెలిపారు.వసతి గృహంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్థంగా ఉందని తెలుపడంతో విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.కస్తూర్బా పాఠశాలలో రికార్డులు పరిశీలించి,హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న ఎస్ఓ దుర్గపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రికి ఓపి పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని,రోగులకు సరిపడా మందులు నిల్వ ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలక్టర్ కృతిక,స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి,మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపల్ శేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని నిలదీయాలి

**చెన్నూరు, అక్టోబర్ 28 అక్షర కలం:**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకొని, కుల, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీని రాష్ట్ర ప్రజలు నిలదీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందు, బీసీ జేఏసి నాయకులు అక్కల రాజన్న లు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం చెన్నూరు మండల నాయబ్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా రవి, చందు, రాజన్న లు మాట్లాడుతూ, 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, అంతవరకూ బీసీలు విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీసీలపై చిత్తశుద్ధి లేని బీజేపీకి చెందిన రాష్ట్ర ఎంపీ లు, కేంద్రమంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు మొత్తం 19 మంది బిజెపికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని, రాష్ట్రంలో అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై పోరాటం చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న ఆర్ఎస్ఎస్, బిజెపి, మోడీల పైన ప్రజలు తిరుగుబాటు, పోరాటం చేస్తేనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి వచ్చే అన్ని పక్షాలను కలుపుకొని, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పై పోరాటం చేసి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత వచ్చేవరకు బీసీ ఉద్యమానికి సిపిఎం అండగా ఉంటూ, ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సామల ఉమారాణి, సీడం సమ్మక్క, బోగే నాగజ్యోతి, బొండ్ల సరిత, రాతిపెల్లి నగేష్, కుందారపు చంద్రన్న, నాయకులు బండారి రాజేశ్వరి, రమాదేవి, సహాన, బండారి శ్రీనివాస్, మహేశ్వరి, అనసూర్య, కొండపర్తి శంకర్, మత్స్యకార సంఘం నాయకురాలు తుమ్మ రేణుక, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిడివెల్లి రాజు, బీసీ జేఏసీ నాయకులు నాగుల మహేష్, ఎర్రోళ్ల సంజీవ్, అరే సంపత్, జి నగేష్, వీరబోయిన శ్రీనివాస్, నగేష్, జి మల్లన్న లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాద్, కరీంనగర్, చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాసర, లక్సెట్టిపేట రహదారిపై (రాష్ట్రీయ రహదారి%–%24) ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నందున భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ అండ్ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.






# మావోయిస్టు పార్టీ కీలక నేత బండి ప్రకాష్ లొంగుబాటు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28:**

మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) ఇంచార్జ్ గా వ్యవహరించిన బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియా ఆర్గనైజర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రకాష్ దాదాపు 45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. కగార్ ఆపరేషన్ కు తోడు దండకారణ్యంలో ఉద్యమం బలహీనపడిన నేపథ్యంలో బండి ప్రకాష్ 45 ఏళ్ల సుదీర్ఘ పోరుబాటను వీడి అనారోగ్య సమస్యలతో డీజీపీ సమక్షంలో లొంగిపోయారు.



### మావోయిస్టు నేత బండి ప్రకాష్ ప్రస్థానం....

మావోయిస్టు పార్టీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బండి ప్రకాష్ జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగి అయినా బండి రామారావు, అమృతమ్మ ల రెండవ కుమారుడు. 1982 – 84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్యు) ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామాలకు తరలిరండి అనే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, సికాస ఆవిర్భావ అనంతరం అందులో మిలిటెంట్ గా పనిచేశారు. 1984లో మందమర్రి పట్టణంలో జరిగిన ఏఐటియుసి నాయకుడు విటి అబ్రహం హత్యలో పాల్గొన్న ప్రకాష్ పోలీసులకు చిక్కకుండా కొత్తగూడెం ప్రాంతానికి వెళ్లిపోయాడు. ఈ హత్య కేసులో అరెస్ట్ అయిన ప్రకాష్ ఆదిలాబాద్ సబ్ జైలుకు తరలించగా, అక్కడ నాటి పీపుల్స్‌వార్ ముఖ్య నేతలైన నల్లా ఆదిరెడ్డి, మహమ్మద్ హస్సేన్, ముంజ రత్నయ్య గౌడ్ లతో పరిచయం ఏర్పడి, వారితో కలిసి ఆదిలాబాద్ సబ్ జైలు గోడలను బద్దలుకొట్టి, తుపాకులతో సహా చాకచక్యంగా తప్పించుకున్నారు. అప్పట్లో ఈ ఘటన పెద్ద సంచలనం సృష్టించింది. ఆ తరువాత అంచలంచలుగా మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేరాడు. 1991లో మరల అరెస్ట్ అయిన బండి ప్రకాష్ 2004లో సత్ప్రవర్తన కలిగిన ఖైదీగా జైలు నుంచి విడుదలయ్యారు. మరల పీపుల్స్ వారి నాయకత్వంతో మరల సంబంధాలు కొనసాగించిన బండి ప్రకాష్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంతో 2004లో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల సమయంలో డివిజన్ కమిటీ సభ్యునిగా, ఎన్టిఎస్జెడ్సి చర్చల నిర్వహణ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. చర్చలు విఫలమైన తర్వాత, ఆయన మళ్లీ అడవి బాట పట్టారు. గత 20 ఏళ్లుగా బండి ప్రకాష్ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో అత్యంత కీలక పాత్ర పోషించారు. నేషనల్ పార్క్ ఏరియా ఛత్తీస్‌గఢ్, బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ ఆర్గనైజర్ గా అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. సింగరేణి కార్మిక సమాఖ్య పేరుతో మావోయిస్టు అనుబంధ సంఘాన్ని అంచలంచెలుగా విస్తరించి, కార్మికుల హక్కులు సమస్యలపై తెర వెనుక నుండి పోరాటాలకు వ్యూహం రచించడంలో దిట్టగా ప్రకాష్ పేరు గడించారని చెబుతారు. ఇప్పటివరకు పోలీసులతో జరిగిన సుమారు 9 ఎన్‌కౌంటర్ ఘటనల నుండి తప్పించుకుని, పోలీసులకు పెద్ద సవాల్ గా మారాడని చెప్పవచ్చును. ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, సికాస కార్యదర్శిగా, దండకారణ్యం ఆర్గనైజర్ గా పనిచేస్తున్న బండి ప్రకాష్ వయోభారంతో అనారోగ్య సమస్యలకు గురై, లొంగిపోయినట్టు తెలియవచ్చింది. మావోయిస్టు కేంద్ర కమిటీ అనుమతితో రాష్ట్ర డిజిపి ఎదుట బండి ప్రకాష్ లొంగిపోగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ మావోయిస్టు కీలక నేత బండి ప్రకాష్ లొంగిపోవడం సర్వత్రా చర్చనీయమైనది.

# రైతు గుండెపై "తుపాను"

### మొంథా తుఫాను ప్రభావంతో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షం

### ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి

**అక్షరకలం నల్గొండ**

మొంథా తుఫాను కలవర పెడుతుంది. ఈ ప్రభావంతో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే వేళ ప్రకృతి పంజా విసురుతోంది. రైతులను అంతు లేని ఆవేదనలో ముంచేస్తోంది. 2022 డిసెంబరులో మాండౌస్, 2023 డిసెంబరులో మిగ్ జాం, 2024 డిసెంబరులో ఫెయింజల్ తుపాన్లు తీరని నష్టం కలిగించాయి. ప్రస్తుతం మొంథా తుపాను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పత్తి, వరి పంటలు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. పంట దెబ్బ తినే పరిస్థితి నెలకొంది. వరి, పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించే సమయంలో తుఫాను రావడంతో ధాన్యం తడిసి నాణ్యతపై తీవ్ర ప్రభావం పడి గిట్టుబాటు ధర దక్కదని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏటా అక్టోబర్, నవంబరు, డిసెంబరు నెలల్లో వస్తున్న తుపాన్ల దెబ్బకు కర్షకులు కోలుకో లేకపోతున్నారు.



### జిల్లాలో జల్లులు...

నల్గొండ జిల్లాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి జల్లులు పడుతున్నాయి. రాత్రి వర్షం తీవ్రత ఎక్కువైంది. మంగళవారం ఉదయం నుండి జల్లుల్లతో కూడిన వర్షం పడుతూనే ఉంది. బుధవారం గాలులతో కూడిన వాన పడుతుందని వాతావరణశాఖ వెల్లడిస్తోంది. మార్కెట్ కి వచ్చిన దాన్యం తుఫాను గాలులకు కొట్టుకుపోయే అవకాశం ఉంది. పత్తి వర్షానికి తడిస్తే రంగు మారి నాణ్యత కోల్పోతుంది. చల్లటి వాతావరణానికి అతి భారీ వర్షాలు పడితే నాణ్యత దెబ్బతింటుంది. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు దారులు త్వరగా కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి ధాన్యం, పత్తి తడిసి గిట్టుబాటు రాకుండా పోతుందని రైతులు కంగారు పడుతున్నారు. తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

### అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్....

మొంత తుఫాన్ ప్రభావం నల్గొండ జిల్లాలో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విషయంపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా ఆమె అధికారులను గత ఆదివారం మే ఆదేశించారు. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో కిందికి వేలాడే విద్యుత్ వైర్లు, వంగిన విద్యుత్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల వల్ల ప్రమాదం ఉన్నందున వద్దకు ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. తహసిల్దారులు వారు పని చేసే కార్య స్థానాలలోనే ఉండాలని, ఒకవేళ ఇదివరకె సెలవు దరఖాస్తు చేసి ఉంటే సెలవులన్నీ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం సేకరణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

### చందంపేటలో అత్యధికం...

మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.. చందంపేట మండలంలో 25.3, మిల్లీమీటర్ల వర్షపాతం అత్యధికంగా నమోదు కాగా అత్యల్పంగా కట్టంగూరు మండలంలో 0.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. దేవరకొండలోని ముదిగొండలో 8.5, తిరుమలగిరి మండలంలో 8.0, పెద్దవూర మండలం పులిచర్లలో 7.0, గుండ్రపల్లిలోని ఎర్రారంలో 6.8, నేరేడు కొమ్ములో 6.3, దామచర్లలోని తిమ్మాపూర్ లో 5.3, అడవిదేవుల పల్లి ములుకచర్ల లో 4.8, నినుమనూరు, నకిరేకల్, హాలియా మండలాలలో 3.8, త్రిపురారం, మిర్యాలగూడ, దామరచర్ల, హాలియా మండలాలలో 3.5, కొండమల్లేపల్లి లో 3.3, తిప్పర్తి, వేములపల్లి లో 2.8, గుడిపల్లి, మాడుగుల పల్లిలో 2.5, నల్లగొండ, కేతేపల్లి, నిడమనూరులో 1.3, తిప్పర్తి పెద్దవూరలో 1.0, శాలిగౌరారం, నాంపల్లిలో 0.8, చింతపల్లి, కనగల్, గుర్రంపోడు మండలంలో 0.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు.



**ధన్వాడ :**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రము లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు... ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఎంపీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పలు అంశాలపై వివరిస్తూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ కొండయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన ఉద్యమ నాయకుడి కూతుర్లు .





**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన బి. యాదగిరి ప్రజా ఉద్యమాల నాయకుడు ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, రైతాంగం తరుపున రైతుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, తన కూతురు బి. స్వప్న, బి. స్పందన ఎం బి బి ఎస్ ,సీట్ సురభి కాలేజ్ సిద్దిపేట్ లో సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో పలు సంఘాల నాయకులు అభినందిస్తున్నారు, ఒకవైపు ప్రజా ఉద్యమాల్ని కొనసాగిస్తూ పిల్లల్ని చదివించడం గొప్ప విషయం అని పలువురు అభినందించారు, నేటి పిల్లలు కష్టపడితే మీరు కోరుకున్న లైఫ్ లో స్థిరపడడం జరుగుతుంది, అలాగే తల్లిదండ్రుల పేరును నిలబెట్టిన ఆవతారని అలాగే గ్రామానికి మన జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని నేటి యువత ఆ విధంగా రాణించాలని ఆ విధంగా పిల్లలు రాణించాలంటే తల్లిదండ్రులు కచ్చితంగా ప్రోత్సహించాలని అన్నారు,

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి .. ఎస్ఐ యుగేందర్ గౌడ్



**వలిగొండ అక్టోబర్ 28 అక్షరకలం:**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్ అన్నారు.పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వరకు 2%ని% రన్ ర్యాలీ నిర్వహించి పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రింబవళ్లు పనిచేయటమే కాక శాంతి భద్రతల పరిరక్షణలో అనేకమంది అమరులైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది ఉప్పునూతల సత్యం,శంకర్,పురుషోత్తం, రాము,అనిల్,సతీష్,లివెందర్, వీరాంజనేయులు,స్వామి,నిరంజన్,భరత్,మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వలి,జహంగీర్,అశోక్,మధు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ డాక్టర్ మామిడి ప్రమీల కు ఘన సన్మానం

**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న మామిడి ప్రమీలకు వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టర్ ప్రధానం చేసినందుకు గాను మంగళవారం నల్గొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం నాయకురాలిగా సాంస్కృతిక కళాకారుల విభాగం నాయకురాలిగా, ప్రముఖ విద్యావేత్తగా మహిళ న్యాయవాదిగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ఎంతోమందికి సేవ చేసినందుకు గాను వారికి డాక్టరేట్ రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, సెక్రెటరీ మంద నాగేష్, సీనియర్ అడ్వకేట్స్ అనంతల శంకరయ్య, ఎస్ ఆర్ ఠాగూర్, బిఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ ఎండి. మస్యుద్దిన్, అడ్వకేట్ మా అసోసియేషన్ అధ్యక్షులు ఏర్పుల కామేశ్వర్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు "సుపరిపాలన" అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు తెలియజేయాలి సూచన పోస్టర్ ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్





**అక్షరకలం నల్గొండ**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధికారులు భాద్యతతో నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని కోరారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారువిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ పై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమములో ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్. జె. శ్రీనివాస్. అడిషనల్ ఎస్పీ మౌనిక, ప్రాంతీయ నిఘా, అమలు అధికారి బి. ప్రతాప్ కుమార్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, విజిలెన్సు డిపార్ట్మెంట్ ఇతర అధికారులు కె. ఇందిర, యస్. కె. గౌస్, యస్. నాగరాజు యాదవ్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**వలిగొండ అక్టోబర్ 28 అక్షరకలం:**

రానున్న రెండు మూడు రోజులపాటు వర్ష ప్రభావం ఉంటుందని,రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కాపాడుకునేందుకు చర్యలు ఏర్పాటు చేసుకోవాలని,జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అయినప్పటికీ రైతులు తమ ధాన్యాన్ని,మధ్య దళారులకు అమ్ముకోవద్దని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు.తడిసిన నల్లబారిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసేలా చూస్తామని, అధికారులందరూ రైతుల పక్షాన ఉంటారని ఆయన అన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి.... - తన్నీరు సత్యనారాయణ మరణం బాధాకరం....

**- కొల్చారం మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు...**

**కొల్చారం, అక్టోబర్ 28 ( అక్షర కలం ):-**



మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం తీవ్ర బాధాకరం, వారి నివాసం హైదరాబాద్ లో వారి పార్థివ దేహానికి మెదక్, కొల్చారం మండలాల టిఆర్ఎస్ పార్టీ నేతలు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, కౌడిపల్లి సబ్ డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ యాబన్నగారి మల్లారెడ్డి, మెదక్ జిల్లా నాయకులు మామిళ్ళ ఆంజనేయులు, బీమారి కిషోర్, జయరాజ్, రంజిత్, అరుణ్,లడ్డు, కొల్చారం మండలం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, టిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, తుక్కాపూర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## జిల్లా చైర్మన్ ను ఎన్నుకున్న తర్వాత రిలే నిరాహార దీక్షలు



**అక్షర కలం నల్లగొండ**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుదుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు 42 శాతం రిజర్వేషన్ లు సాధించటం కొరకు 18 వ తారీకు బంద్ స్వచ్ఛందంగా చేయడం జరిగింది. దానిలోని భాగంగానే నల్గొండ జిల్లా లో ఆధ్వర్యంలో జాక్ కమిటీ ఈ రెండు మూడు రోజుల్లో అన్ని బీసీ,కుల సంఘాలతో మాట్లాడి జిల్లా చైర్మన్ ను ఎన్నుకున్న తర్వాత రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది దానిలోని భాగంగానే 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలనే డిమాండ్ తో అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకొని పోయి ప్రధాన మంత్రిని కలవాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బీసీ జనాభా గురించి చెప్పి 42% రిజర్వేషన్ సాధించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి అనంతయ్య ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు తిరందాసు సంతోష్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు పుట్టా వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, జిల్లా కార్యదర్శి తిరుపతయ్య గౌడ్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 1.27 ఎకరాల పార్క్ స్థలానికి విముక్తి

### కబ్జా చెరనుంచి విడిపించిన హైడ్రా

**హైదరాబాద్, అక్షర కలం**

అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ఎ÷–లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

# దళితులను వెంటాడుతున్న కుల రక్కసి

**అందుకే చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి**

**ఎమ్ ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సోమశేఖర్ మాదిగ**

**అగ్రకుల జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేస్తారా అని ప్రశ్న**

**నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ ర్యాలీ**

**అక్షరకలం నల్గొండ**

దేశ రాజధానిలో అత్యున్నత న్యాయ వ్యవస్థ అయినా సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ తెలిపారు.



మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కేపిఎం జూనియర్, వృత్తి విద్య కళాశాలలో ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఈ దాడి జరిగి 20రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అభివర్ణించారు. దళితులు కష్టపడి ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని ఆవేదన చెందారు.అందుకే జస్టిస్ గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు. కానీ 20 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మలపాక వెంకన్న మాదిగ, మాదిగ లెక్చరర్స్ ఫోరంజిల్లా అధ్యక్షులు జిల్లా నరసింహ, ఎమ్ ఎస్ ఎఫ్ విద్యార్థులు సాయి కిరణ్, గోపీచంద్, నరేష్, మురళి, స్వామి, అన్నపూర్ణ, శైలజ, వాణి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**– కోస్గి పట్టణ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష.**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి- అక్టోబర్ : 28**

కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కడ, టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.350 కోట్ల



నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై ప్రజా ఆరోగ్య శాఖ , మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. పట్టణంలో నిర్మించే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తుఫాను నీటి కాలువలు, ప్రధాన లింక్ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, నీటి సరఫరా పైపు లైన్ల పనుల పురోగతి పై చర్చించారు. ప్రస్తుతం



వాటి నిర్మాణ పనుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్ తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి మ్యాప్ ద్వారా కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలో యుజిడి లేయింగ్ ఏరియా, డంపింగ్ యార్డ్, ప్రధాన లింక్ రోడ్లు, సైన్స్ మ్యూజియం, బిసి కాలనీలోని పార్కుల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. స%శీ%పల్లి శివాలయం ఆలయ ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఇంజినీర్ జ్ఞానేశ్వర్, వర్క్ ఇన్స్ పెక్టర్ పాల్గొన్నారు.



# వర్థిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

**– ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు**

**– బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా**

**– రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**

**– వేడుకల్లో ముఖ్యఅతిథిగా**



**పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్**

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో:**

ఖమ్మం : వర్థిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి





అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**– ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

**– ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# రైతులు విడతలవారీగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**విషయంపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ధాన్యం సేకరణపై మిల్లర్లతో ప్రత్యేక సమావేశం**

**అక్షరకలం నల్గొండ**



రైతులు విడతలవారీగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆకాల వర్షాలు సవాల్ గా మారాయని, ఒకేసారి రైతులు కొనుగోలు కేంద్రాలకు మిల్లులకు ధాన్యం తీసుకురావడం వల్ల ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, అలా కాకుండా విడతల వారీగా ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలతో పాటు, మిల్లులలో ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ వరి పంట కోతల ఆధారంగా ఒక షెడ్యూల్ ను రూపొందించాలని ఆదేశించారు. ఒకేసారి వరి కోతలు జరగకుండా ఇదివరకే డివిజన్ల వారిగా హార్వెస్టర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, మిర్యాలగూడ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఒక్కోసారి మిల్లుల వద్ద ట్రాక్టర్లు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఎలాంటి సమస్యలు సృష్టించవద్దని కోరారు. ప్రత్యేకించి సన్నధాన్యం కొనుగోలు విషయంలో తేమ, ఇతర అంశాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మిల్లులో ధాన్యం వాహనాలు వచ్చేందుకు, వెళ్లేందుకు ప్రత్యేకదారులు ఏర్పాటు చేయాలని కోరారు .పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులు స్లాట్ బుక్ చేసుకుని ఏదైనా కారణం చేత పత్తిని అమ్మన్నట్లయితే స్లాట్ ను రద్దు చేసుకోవచ్చని, రైతుకుండే మూడు స్లాట్లు అలాగే ఉంటాయని, ఈ విషయంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. 8 నుండి 12శాతం తేమ ఉంటే వెంటనే పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లే విధంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ,తేమను పరిశీలించుకునేందుకు ప్రతి క్లస్టర్ కు ఒక మిషన్ ఇవ్వడం జరిగిందని, రైతులు వారికి సంబంధించిన క్లస్టర్ లో పత్తి తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాత ఎంత తేమ ఉందో తెలుసుకొని కొనుగోలు కేంద్రాలకి వెళ్లాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు, జిల్లా యంత్రాంగానికి, మిల్లర్లకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పోలీస్ శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని, అయితే ఒకేసారి ధాన్యం రాకుండా విడతలవారీగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరం అయితే టోకెన్లు జారీ చేయడం లేదా ముందే ధాన్యం వచ్చే వివరాలను షెడ్యూల్ రూపొందించి తమకు ఇవ్వాలని, దాని ప్రకారం తాము సహకారం అందిస్తామని తెలిపారు.ధాన్యం సేకరణ ముగిసే వరకు దాన్యం సేకరణలో భాగస్వామ్యం ఉన్న అన్ని శాఖల అధికారులు వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. అలాగే అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లలో విధులకు ఆదేశించిన సిబ్బంది అందరూ ఉండాలని కోరారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఆరు లక్షల 13 వేల మెట్రిక్ టన్నుల దాన్యం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటివరకు లక్ష అరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, మిర్యాలగూడ ప్రాంతంలో మిల్లులకు సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు రైతులకు నష్టం కలగకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు సృష్టించవద్దని కోరారు. రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, భద్రాద్రి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో ప్రతిరోజు 4000 నుండి 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఉందని, నవంబర్ 10నుండి 15 మధ్య ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని ,రైతులు నాణ్యత ప్రమాణాలతోనే ధాన్యాన్ని తేస్తే బాగుంటుందని సూచించారు. దేవరకొండ ఏసిపి మౌనిక, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, డిఎస్పి శివరాం రెడ్డి, రాజశేఖర్ శర్మ, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి...

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అక్షరకలం నల్గొండ

వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ధాన్యం కుప్పల వైపు వర్షపు నీరు రాకుండా కాలువలు తీసి నీటిని మళ్లించాలని అన్నారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. బుధవారం ఆమె కట్టంగూరు మండలం, ఐటిపాముల, కట్టంగూరు, రెడ్డి కాలనీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతం సరిగా ఉంటే తాలు, తరుగు వంటివి లేకుండా ఉంటే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా హమాలీల కొరత ఉంటే ఎక్కువ మందిని ఏర్పాటు చేసి వెంటనే ధాన్యం మిల్లులకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొంతా తుఫాన్ దృష్ట్యా రైతులు వర్షాలు తగ్గేవరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా మిల్లర్లు, లేదా లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల చట్టం రెండు వేల పదహారు పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్...



అక్షర కలం/ భద్రాచలం

స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టం రెండు వేల పదహారు పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... దివ్యాంగుల చట్టం రెండు వేల పదహారు, తొంభై రెండు/ఎ.ప్రకారం దివ్యాంగులను కించపరిచిన, అవహేళనలుగా మాట్లాడిన, అవయవ లోపాలను ఎగతాళి చేసిన, దివ్యాంగులను గాయపరిచిన కించపరిచిన, అసభ్య పదజాలంతో అవమానపరిచిన, దివ్యాంగుల పరికరాలను ధ్వంసం చేసిన ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష పది వేల రూపాయల నుండి ఐదు లక్షల వరకు నేరం రుజువైతే విధించబడునని ఆయన తెలిపారు. సమాజంలో దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, దివ్యాంగుల చట్టం రెండు వేల పదహారు పై అతి త్వరలో సంబంధించిన జిల్లా అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు కిస్టా శ్రీనివాస రావు, వాల్మీకి, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు అలవాలరాజా, పెరియార్, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అప్పన్న, దాసు బాబు, మద్దెల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించి, శుభ్రత పాటించాలి: జిఎం రాధాకృష్ణ

మందమర్రి అక్టోబర్ 28 అక్షర కలం ప్రతినిధి:-

ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మందమర్రి లోని కళ్యాణిఖని (కే.కే )డిస్పెన్సరీని మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. సింగరేణి ఉద్యోగులకు ఎల్లవేళలా మంచి వైద్య సౌకర్యాలను కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఐ ఈ డి (ఎస్.సి) కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవేశ ద్వారం వద్ద వాహనాల పార్కింగ్.....

-ఇబ్బంది పడుతున్న రోగులు..

- అంబులెన్స్ లకు ఆటంకం..

అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి..





ఆసుపత్రి అత్యవసర మార్గాలను అడ్డుకోకుండా, అత్యవసర రోగులు సులభంగా ఆసుపత్రిలోపలికి ప్రవేశించడానికి అంబులెన్స్‌లు సులభంగా రాకపోకలు సాగించడానికి ప్రధాన ప్రవేశ ద్వారా అనేది ఒకటి ఉంటుంది. ఆ ప్రవేశ ద్వారానికి అడ్డంగా వాహనాలను నిలిపితే అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ లో వచ్చే రోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకుంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది. ఇలాంటి ఘటనే నిత్యం నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రిలో చోటు చేసుకుంటుంది . ఇది వంద పడకల ఆసుపత్రి కావడంతో నిత్యం అత్యవసర రోగులతో రద్దీగా ఉంటుంది ఈ ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారాం వద్ద మంగళవారం ఆసుపత్రి సిబ్బందికి చెందిన తేలికపాటి వాహనాలు ద్విచక్ర వాహనాలు అడ్డుగా నిలిపి ఉంచటం కనిపించింది ఈ ఆసుపత్రికి ఇదే ప్రధాన ప్రవేశ మార్గం ఇది తప్పితే వేరే మార్గం లేదు. వాహనాల పార్కింగ్ కు ఇక్కడ అవకాశం లేదని చెప్పాల్సిన ఆసుపత్రి సిబ్బందే వారి వాహనాలను ప్రవేశ ద్వారానికి అడ్డంగా పార్కింగ్ చేయటం రోగులకు సందర్శకులకు అంబులెన్స్ లకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది.ముఖ్యంగా ఇది అంబులెన్స్‌ల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. అంబులెన్స్ లో ఉన్న అత్యవసర రోగులను కిందకి దించి స్ట్రెచర్ మీద లోపలికి తీసుకువెళ్లాలంటే వాహనాలు అడ్డుగా ఉండటం వలన తీవ్ర జాప్యం జరిగి సకాలంలో రోగికి చికిత్స అందించాల్సిన సమయం వృధా కావటంతో పాటు రోగి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది . ఇంత పెద్ద ఆశపత్రిలో పార్కింగ్ స్థలం ఉన్నా కూడా ఆసుపత్రి సిబ్బంది వాహనాలను ఇలా ప్రవేశద్వారానికి అడ్డంగా నిలపడం ఎంతవరకు సమంజసమని ఆసుపత్రికి వచ్చిన రోగులు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రి సిబ్బందికి చెందిన తేలికపాటి వాహనాలను ద్విచక్ర వాహనాలను వారికి నిర్దేశించిన పార్కింగ్ స్థలంలోనే పార్కింగ్ చేయాలని , సెక్యూరిటీ గార్డులు అంతమంది ఉన్న రోగులకు సంబంధించిన వాహనాలు కాకుండా సిబ్బంది వాహనాలు కూడా అక్కడే పార్కింగ్ స్థలం వద్ద నిలిపి విధంగా చూడాలని ,ఇలా ప్రవేశద్వారం వద్ద పార్కింగ్ చేసిన వాహనాలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆసుపత్రికి వచ్చిన రోగులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

# ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం ...నరసింహ చారి



అక్షర కలం /భద్రాచలం

భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో గల శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అర్చకుని నివాస గృహం కొరకు ఆలయ కమిటీ సభ్యులు నిర్మాణం తలపెట్టగా... కమిటీ సభ్యుడు అనుగోజు నరసింహ చారి ముందుకు వచ్చి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అనుగోజు నాగభూషణ చారి, హరినాథ్,బొడ్డోజ శ్రీను, బండారు రమణయ్య, ఆకుల రామారావు, సప్పిడి సత్యనారాయణ,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అను గోజు మధు, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, ఇల్లా సత్యనారాయణ, కడార్ల రాము,ఇల్లా దుర్గారావు, అరటి కట్ల రాము,వేల్పకొండ సత్తిబాబు, నరసింహ చారి కుమారు లు అను గోజు వినోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

జై పొంగులేటి నినాదంతో డీజే సప్పులతో ఆడపడుచుల కోలాటా నృత్యాలతో మండలలో పండుగ వాతావరణం

అక్షర కలం/పాలేరు:

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో ఇచ్చేసి ముందుగా కొక్కిరేణి స్టేజి వద్దనుండి డీజే పాటలతో కోలాట నృత్యాలతో జై పొంగులేటి జై పొంగులేటి శ్రీనన్న అనే నినాదంతో భారీ జన సంద్రోహంతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో చావా శివరామకృష్ణ సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచారు శివరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధిలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడలో నడవాలని రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పాటుప



డుతు న్నారని ఆయన చేసే సేవలో మనం కూడా బాగా స్వామీయులం కావాలని ఆయన పట్ల మనకున్న ప్రేమ అభిమానాలు చూపించాలని ఎల్లప్పుడూ ఆయన ప్రేమానురాగాలు మనపై ఎల్లప్పుడూ కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్. మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ తాటికొండ కిరణ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము సిరి గద్దె ఉపేందర్ గుగ్గిల అంబేద్కర్ మండల కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ పొట్ల కిరణ్ గొల్ల లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ మేకల సైదులు వెన్నం సుధాకర్ రెడ్డి ముఖపాటి నాగేశ్వరరావు పోసులూరి సురేష్ పోలేపొంగు నరసింహారావు చామకూరి శ్రీనివాస్ షేక్ గుగులోత్. సురేష్ తిమ్మిడి వెంకట్ సోమనబోయిన మహేష్ జడల రమేష్ పాల్గొన్నారు.



# డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయిన మావోయిస్టు నేత, బండి ప్రకాష్..

అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:



నిషేధిత మావోయిస్టు అనుబంధ సికాస కార్యదర్శిగా వ్యవహరించిన బండి ప్రకాష్ లొంగుబాట పట్టారు.. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ఆయన లొంగిపోయారు.... బండి ప్రకాష్ స్వస్థలం మందమర్రి..... మందమర్రిలోని పోచమ్మ ఆలయం ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు బండి రామారావు, అమృతమ్మ దంపతుల రెండో కుమారుడైన ప్రకాశ్.. 1982–84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ యూనియన్? (ఆర్ ఎస్ యు) 'గ్రామాలకు తరలండి' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) ఆవిర్భావం తరువాత అందులో మిలిటెంటుగా పనిచేశారు. 1984 నవంబర్?లో మందమర్రికి చెందిన ఏఐటీయూసీ లీడర్ వీటీ అబ్రహం హత్య కేసులో అరెస్టై జైలు జీవితం గడిపారు. ఆ తర్వాత వరంగల్? జైలు నుంచి ఆదిలాబాద్ సబ్ జైలుకు తరలించగా పీపుల్స్?వార్ నేతలు నల్లా అదిరెడ్డి, హుస్సేన్, ముంజం రత్నయ్యతో కలిసి జైలు నుంచి తప్పించుకున్నారు. కొంతకాలానికి బయటకు వచ్చి హేమను పెండ్లి చేసుకొని సాధారణ జీవితం గడిపారు. తిరిగి హైదరాబాద్?లో అరెస్టు అయిన ఆయనకు చర్లపల్లి జైలులో పీపుల్స్ వార్ అగ్రనేత శాకమూరి అప్పారావు తదితరులతో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునరుద్ధరణ బాధ్యతను మావోయిస్టు పార్టీ ఆయనకు అప్పగించింది. ఇందులో భాగంగా రిక్రూట్‌మెంట్ కూడా నిర్వహించారు. అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టులతో శాంతిచర్చల నేపథ్యంలో ఆసిఫాబాద్ సమీపంలోని మోవాడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రకాశ్ అధ్యక్షత వహించారు. అయితే శాంతి చర్చలు విఫలమవడంతో మళ్లీ అజ్ఞాతంలో వెళ్లారు. కాగా, వయస్సు మీదపడటంతో పాటు షుగర్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన అనారోగ్య సమస్యలతో లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఆయనపై తెలంగాణ ప్రభుత్వం రూ. 25లక్షల రివార్డు ప్రకటించింది.

# ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మా జోక్యం లేదు

- యూనియన్ ఎన్నికల్లో ఏనాడు తలదూర్చలేదు

- యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా ఉండాలి

కొందరు పోటీదారులు తన మద్దతు మాకేనంటూ ప్రచారం పట్ల మంత్రి

తుమ్మల ఆగ్రహం ప్రచారాన్ని ఖండించిన మంత్రి తుమ్మల ..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ ఎన్నికల్లో తన పేరు చెప్పి కొందరు పోటీదారులు ప్రచారం చేయడాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖండించారు. ఏ యూనియన్ ఎన్నికల్లో తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు జోక్యం చేసుకోలేదనీ, కార్మిక సంఘాలు ట్రేడర్స్ యూనియన్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా సభ్యులకు ఇష్టమొచ్చిన వారిని ఎన్నుకునే ప్రజాస్వామ్యం ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. నవంబర్ 16 న జరగనున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవ్వరికి బహిరంగ మద్దతు తెలపలేదని, కొందరు పోటీదారులు తన పేరుతో



ప్రచారం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్యానెల్ ఎన్నికైనా వర్తక వ్యాపార సంస్థలు వ్యాపారులు ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,ఎవ్వరు యూనియన్ లో ఉన్నా అరాచకం బెదిరింపులు లేకుండా ఖమ్మం లో ప్రశాంతంగా వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఏ వ్యాపారి కూడా తన పేరుతో ప్రచారం చేసి ఎవ్వరిని ప్రలోభ పెట్టొద్దని అలాంటి వారిని గుర్తించి చర్యలు విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల హెచ్చరించారు.



# నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా... వై విక్రమ్

ప్రజా సమస్యలకై జరిగే ధర్నా జయప్రదం చేయండి - వై విక్రమ్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సిపిఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. సి సి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్లు లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతలు బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# టీకాలతో పశువుల్లో రోగనిరోధక శక్తి ....

- రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.

**(అక్షర కలం)నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్,28.**

మక్తల్: పశువులకు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య మరియు క్రీడల మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కారణంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు



వేయించటం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల ప్రభావం తగ్గుతుందన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు పశువుల పాలు, ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపు తాయన్నారు. ప్రతీ రైతు తన పశువులకు తప్పనిసరిగా ఆరు నెల్ల వ్యవధిలో సంవత్సరానికి రెండు టీకాలు వేయించాలని మంత్రి రైతులకు సూచించారు. గత ప్రభుత్వం పాడిపరిశ్రమ ను పూర్తిగా విస్మరించింది.అస్సలు ఈ శాఖను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వరి వేసిన రైతులకు సిరి అని నిరూపించారన్నారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతిపేదవానికి ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేసామని. బీద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.గత ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తు ప్రజల మన్నలను పోందుతు న్నందునా ఆ అక్కసుతో కొంతమంది మాట్లాడు తున్నారన్నారు.ఎవరు ఎన్ని మాట్లాడినా ప్రజలు వారి మాటలను పట్టించుకోరన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# తుఫాన్‌లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు.....

## రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

## మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది

## 27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం

## మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు.ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు

జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు .

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి : అక్టోబర్ : 28.**



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం బూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళా భద్రత, బాలికల విద్య, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, డ్రగ్స్ వ్యసనం నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిషేధం, మరియు సమాజంలో యువత పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి లు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజానికి మంచి




మార్పు తీసుకురావాలని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే మహిళా భద్రత కోసం ఎవరైనా వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన వెంటనే షి టీమ్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 / 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు మరియు షి టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

# న్యాయవాది ప్రమీల అభినందన సభ



**అక్షర కలం నల్లగొండ**

నల్గొండ జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదిగా పని చేస్తున్న మామిడి ప్రమీలకు వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినందుకుగాను మంగళవారం నల్లగొండ బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో అభినందన సభ జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రమీల న్యాయవాద వృత్తి తో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ రావడం అభినందించ దగ్గర విషయమన్నారు. న్యాయవాది ప్రమీల మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ ద్వారా మరింత సీతంగా ప్రజాసేవలో పాల్గొంటారని అందరి సహాయ సహకారాలతో సమాజ సేవ చేస్తానని



అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం నాగిరెడ్డి న్యాయవాదులు ఎం రామచంద్రరావు, పి శ్యాంసుందర్, మల్లెపల్లి ఆదిరెడ్డి, నూకల సంధ్యారాణి, నిమ్మల బీమా ర్జున్ రెడ్డి, జెనిగల రాములు, ఏ శంకరయ్య, నాంపల్లి భాగ్య, నఫీజ్ ఫాతిమా, మామిడి వెంకటేశ్వర్లు, జి జవహర్లాల్, జి వెంకటేశ్వర్లు, పి శేఖర్, ఎం మోహన్ రెడ్డి, వసంతరావు, గీత,గుంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు పోరాడుతాం.

- ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బండారి లక్ష్మయ్య.....

**అక్షర కలం / నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ : 28,**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో తేది:27-10-2025న పట్టి నర్సింలు 52 సం.లు తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారని మంగళవారం చిత్తనురు విత్తనాల కంపెనీ పోరాట కమిటీ సభ్యులు బండారి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు పట్టి వెంకటమ్మ,పట్టి నాగప్పలు కూడ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ప్రస్తుతం ఆయన భార్య అంజమ్మ 45 సం.లు,ఇద్దరు కొడుకులు, నవీన్ 19 సం.లు,కురుమూర్తి 17 సం.లు, ఒక చెల్లెలు యశోధ 45 సం.లు(ఎక్లాస్పూర్ గ్రామంలో దాసు భార్య) ఉన్నారు. ఆ కుటుంబానికి రెండెకరాల మాగాణి భూమే జీవనాధారం.నర్సింలు నాయన చాలా సంవత్సరాలు పైకులాల దగ్గర జీతం చేశాడు.అమ్మ కూలీ పనులు చేసింది.అంతేగాక తమ ఇంటి పక్కనే ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంను ఊడ్వడం తూడ్వడం కూడ చేసేవారు.బహుశా దైవ సేవలో కొనసాగితే తమ కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బ్రతుకుతుందనే విశ్వాసంతో వారు బ్రతికారు.తమ తల్లిదండ్రుల దైవ సేవా వారసత్వాన్ని నర్సింలు కూడ కొనసాగించాడు.ఆయన తల్లిదండ్రుల నుండి దైవ సేవయేకాదు పేదరికం,అనారోగ్యాలను కూడ వారసత్వంగా పొందాడు. 2022 సం.లో చిత్తనూరు,ఎక్లాస్పూర్,జిన్నారం మూడు గ్రామాల మధ్యలో ఇథనాల్ కంపెనీ పెట్టారు.ఆ కంపెనీ ప్రజలకు మేలు చేసేది కాదని కీడు చేస్తుందని తెలుసుకున్న బాధిత ప్రజలు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని పోరాటం మొదలు పెట్టారు.ఆ పోరాటంలో పట్టి నర్సింలు క్రియాశీలకంగా పాల్గొన్నాడు. కంపెనీ వెదజల్లుతున్న కాలుష్యాన్ని నిలుపుదల చేయాలని 2023 అక్టోబర్ 22న కంపెనీ ఎదురుగా ఎక్లాస్పూర్ గేటు దగ్గర మూడు గ్రామాల ప్రజలు ఆందోళనకు పూనుకున్నారు. ఇథనాల్ కంపెనీ మా ప్రాంతంలో వద్దే వద్దు, దానిని ఎట్టి పరిస్థితులలో రద్దు చేయాలని జరిగిన పోరాటంలో పట్టి నర్సింలు నీతి, నిజాయితీ, అంకిత భావంలతో పాల్గొన్నాడు.రెండు సంవత్సరాలు నిరంతరాయంగా జరిగిన ఇథనాల్ వ్యతిరేక పోరాటంలో వేలాది మంది ప్రజలు పాల్గొని తమ ఐక్యతను బలంగా చాటారు.దానితో భయాందోళనకు గురైన వివిధ గ్రామాల పెత్తందారులు,పాలక పక్ష, ప్రతిపక్ష పార్టీల నాయకులు,ప్రభుత్వ అధికారులు,పోలీస్ అధికారులు అందరూ కలిసి సంఘటిత ఇథనాల్ వ్యతిరేక ప్రజాపోరాటాన్ని అణచివేయాలని మూకుమ్మడిగా కుట్ర పన్నారు.ఆ కుట్రలో భాగంగా 2023 అక్టోబర్ 22న చేపట్టిన ప్రజాందోళనపై పోలీసులు లాఠీఛార్జ్ కు పాల్పడ్డారు.అంతేకాకుండా బాధిత గ్రామాలపైబడిన వందల మంది మగ పోలీసులు, మహిళలు అనే



విచక్షణ లేకుండా అందరిపై దాడులు చేశారు.ఆ దాడిలో పట్టి నర్సింలు విపరీతంగా గాయపడ్డాడు.పోలీసులు పోరాటకారుల ఇండ్లను చూపించమని కిందపడేసి లాఠీలతో విపరీతంగా కొట్టినా,కడుపులో తొక్కినా ఏమాత్రం జంకలేదు బెంకలేదు. ఎవరి ఇళ్లను చూయించకుండా పోలీసులకు సహాయ నిరాకరణ చేసినందుకు దానిని సహించలేని పోలీసులు వివిధ స్టేషన్ లలో అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.అక్రమ కేసులు బనాయించి మహబూబ్ నగర్ జైల్లో 15 రోజులు ఉంచారు. ఇప్పటికీ ఆ కేసులో మహబూబ్ నగర్ జిల్లా సెషన్ కోర్టుకు సహచర పోరాటకారులతోపాటు ఆయన తిరుగుతూనే ఉన్నాడు. ఇథనాల్ రద్దు పోరాటం, పోరాట కమిటీ ప్రతినిధులు అంటే పట్టి నర్సింలుకు అమితమైన ప్రేమాభిమానాలు,గౌరవం ఉండేవి.దీర్ఘ కాలంగా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధ పడుతున్న నర్సింలుకు ఇథనాల్ కంపెనీ నుండి వెలువడుతున్న విపరీతమైన దుర్వాసన కూడ తోడు కావడంతో ఆయన ఆరోగ్యం బాగు పడకపోగా మరింత దిగజారింది.పేదరికంలో ఉన్న కుటుంబంలో ఎదుగుతున్న పిల్లలకు పెద్దదిక్కుగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో నర్సింలు ఆకస్మికంగా



అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం.విషాదకరం.నర్సింలు యొక్క అకాల మరణం ఆయన కుటుంబానికే కాదు సమాజానికి,ఇథనాల్ కంపెనీ రద్దు పోరాటానికి తీరని లోటు.ఆయనలో ఉన్న నీతి,నిజాయితీ,ప్రజల పట్ల ప్రేమ,పోరాటాల పట్ల అంకితభావం, గౌరవం ,త్యాగ బుద్ధి లాంటి ఉన్నతమైన విలువలను ఎత్తిపట్టడమే కాదు మనమంతా వాటిని అలవర్చుకోవలసిన అవసరం ఉంది.ఈ బాధాకర సమయంలో నర్సింలుకు నివాళులు అర్పిస్తూ,ఆయన కుటుంబానికి మా సహానుభూతి,ప్రగాఢ సంతాపాలను తెలియజేస్తున్నాము.

# సిపిఐ శతాబ్ది బహిరంగ సభను జయప్రదం చేయాలి

## ఎల్ఐసి సొమ్మును అదానీకి ధారాదత్తం చేసిన బిజెపి ప్రభుత్వం

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి




**అక్షరకలం నల్గొండ**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎల్ఐసిలో ఉన్న రూ.33 వేల కోట్ల ప్రజల బీమా సొమ్మును సంక్షోభంలో ఉన్న అదానీ కంపెనీకి కట్టబెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూల వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి ఆరోపించారు.సిపిఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగింది. సమావేశానికి జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఎల్ ఐసిలో దేశ ప్రజల సొమ్మును ఆదానికి ధారాదత్తం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వం నిర్ణయాని వ్యతిరేకిస్తూ ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు ఖమ్మం వేదికగా డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)శాతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఖమ్మంకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల ప్రస్థా నంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందని, దేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర భాగం నిలిచిందని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ వాతావరణం లో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యం, పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. వరి, పత్తి తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వరి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి రైతులకు సరైన వసతులు కల్పించాలని ప్రభుత్వాని కోరారు.అదేవిదంగా సిపిఐ శతాబ్ది బహిరంగ సభ విజయవంతం కోరుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 17 నుంచి చేపట్టిన సిపిఐ జాతను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి లి ఉజ్జిని యాదగిరి రావు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు మల్లేపల్లి అది రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి, గురిజ రామచంద్రం, బంటు వెంకటేశ్వర్లు, బోల్గురి నర్సింహా, నల్పరాజు రామలింగయ్య, తీర్పాటి వెంకటేశ్వర్లు తుమ్మ బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.


# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28:**

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని తెలిపారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్య బోధన నాణ్యత పై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా దరఖాస్తులు

### జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీ ఎల్ శ్రీనివాస్ ...

**అక్షర కలం సూర్యాపేట**

తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎం ఎఫ్ సి ) ఆదేశాల మేరకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ సి డి సి ) ), ద్వారా స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీ ఎల్ శ్రీనివాస్ ఇట్టి ప్రకటనలో తెలిపినారు. సూర్యాపేట జిల్లా లోని ముస్లింలు, బౌద్ధులు, పార్సీలు, సిక్కులు మరియు జైనులు వంటి మైనారిటీ వర్గాలకు చెందిన విద్యావంతులైన, నిరుద్యోగ మైనారిటీ యువతకు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఎన్ సి డి సి ) అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా ఐటీ నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ అందిచడం జరుగుతుంది. ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపినారు.

అవసరమైన పత్రాల వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి :

1. ఇన్స్టిట్యూట్ యొక్క రిజిస్ట్రేషన్ / ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్ వివరాలు, చిరునామా మరియు ఫోన్ నెంబర్.
2. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( ఎన్ సి డి సి ) తో అనుబంధ ధృవీకరణ పత్రం తప్పనిసరి.
3. గత మూడు ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్లు మరియు ఆడిట్ నివేదికలు.
4. గత మూడు సంవత్సరాలుగా అందించిన నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో పనితీరు. సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర/కేంద్ర) ఏజెన్సీలు జారీ చేసిన కోర్సు పూర్తి సర్టిఫికెట్లు/వర్క్ ఆర్డర్లు.
5. సంస్థ అందించిన శిక్షణల ప్రభావంతో మూడవ పార్టీ అసెస్‌మెంట్ సర్టిఫికెట్లు.
6. సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు ఫోటోలు.
7. గత సంవత్సరం ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్‌ల కింద అందించిన ఉపాధి కోసం ప్రామాణీకరించబడిన పత్రాలు / బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు తప్పనిసరి.
8. శిక్షణ ఇస్తున్న జిల్లాల్లో ఉన్న సంస్థ కేంద్రాల వివరాలు మరియు వారి అర్హతతో పాటు ఫ్యాకల్టీల జాబితా.

మైనారిటీ యువతకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న శిక్షణా సంస్థలు గత 3 సంవత్సరాల పనితీరుకు సంబంధించిన డాక్యుమెంట్‌లను ప్రాజెక్ట్ రిపోర్టుతో జతచేసి హార్డ్ కాపీలను తేది 06.11.2025, సాయంత్రం 05.00 గంటల లోపు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖా, మొదటి అంతస్తు రూమ్ నం ఎఫ్ 5, నందు సమర్పించాగలరు.

## కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సాగర్ ని, కలిసిన - ఆదివాసి నాయకులు "కరపటి సీతారాములు- "కురసం సత్యనారాయణ..

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలియపర్చిన ఆదివాసీ మండల నాయకులు ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతా వ్యవస్థ,ప్రజా సేవలు మరియు పోలీస్ విభాగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజా సేవలో పోలీసులు పోషిస్తున్న కీలక పాత్రను వివరించగా,భవిష్యత్తులో మరింత సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ సీనియర్ నాయకులు కరపటి సీతారాములు, పొలంపల్లి మాజీ ఉప సర్పంచ్ ముక్తి కోటేశ్వరరావు, సోది కోటేశ్వరరావు, కారేపల్లి మాజీ ఉప చర్పంచ్ పులసం భద్రం, పొడుగు హరీష , తదితరులు పాల్గొన్నారు.



# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 28.**

పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యుల తొలి సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉదేశ్యం అని ఆమె తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ప్రణాళిక కంటే ముందుగా జిల్లాలో ప్రస్తుత స్థితిని నిర్ధారించడానికి ఒక బేస్‌లైన్ సర్వే చేపట్టాలన్నారు. ఇందులో 9 అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు. (%అ%) జిల్లా సగటు కంటే ఉత్పాదకత తక్కువగా ఉన్న బ్లాక్‌లు / గ్రామాల గుర్తింపుతో పాటు, గణనీయమైన కవరేజ్ ఉన్న ప్రధాన పంటలు, పండ్లు మరియు కూరగాయల వ్యవసాయ ఉత్పాదకత. (%అఅ%) ఉత్పాదకత తక్కువగా ఉండటానికి గల కారణాల నిర్ధారణ విశ్లేషణ, తద్వారా స్వల్ప, మధ్యస్థ మరియు దీర్ఘకాలిక చర్యలను గుర్తించవచ్చు మరియు కొనసాగుతున్న పథకాలకు జోక్యాలను అనుసంధానించవచ్చు. (%అఅఅ%) గిడ్డంగులు, రైపెంగ్ ఛాంబర్లు, మార్కెట్ యార్డులు మొదలైన వాటితో సహా పంటకోత అనంతర మౌలిక సదుపాయాల అంతరాలను గుర్తించడం. (%అజ%) కోల్డ్ స్టోరేజ్, రిఫ్రిజిరేటెడ్ వ్యాన్లు మొదలైన వాటితో సహా కోల్డ్ చైన్ అంతరాలను గుర్తించడం. (%జ%) మత్స్య సంపద మరియు పాల సగటు ఉత్పాదకత మరియు ఏదైనా లోటుకు కారణాలు. (%జఅ%) కీలకమైన పోషక లోపాలను గుర్తించే జిల్లా యొక్క సాధారణ నేల ఆరోగ్య పటం. (%జఅఅ%) జిల్లాలో పండిస్తున్న ప్రధాన పంటలలో ఉద్యానవన విత్తనాలు / మొక్కల పదార్థాల లభ్యతలో ప్రాంతాల వారీగా నిర్దిష్ట అంతరాలు అలాగే తాజా వాతావరణ స్థితిస్థాపక విత్తన అధికారం లభ్యత. (%జఅఅఅ%) జిల్లాలో క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి మరియు ప్రాధాన్యతా రంగ రుణాల స్థాయి మరియు జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యాల సాధనలో లోపానికి కారణాలు. (%ఇఇ%) ప్రకృతి వైపరీత్యాలు, పంటల తెగుళ్ళు మరియు వ్యాధులు, పశువుల వ్యాధులు మొదలైన వాటికి సున్నితమైన ప్రాంతాల గుర్తింపు అంశాల వారీగా క్లుప్తంగా నివేదిక తయారు చేసి అందుకు తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బేస్‌లైన్ సర్వే, డయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా, జిల్లా వ్యవసాయ-వాతావరణ ప్రాంతం వనరులకు అనుగుణంగా సమగ్రమైన %డ% స్థిరమైన వ్యవసాయం, అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె చెప్పారు. పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశుపోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఐదేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఐదు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాల భౌతిక లక్ష్యమని, ఈ లక్ష్యాలను భౌతిక ఆర్థిక పరంగా ఐదు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, మత్స్య, ఆర్టికల్చర్ జిల్లా సహకార సంస్థ అధికారులతో ఆయా శాఖలలో కొనసాగుతున్న ప్రస్తుత అభివృద్ధి పనులు, పథకాల అమలు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు దోహద పడుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అయితే రెండు రోజుల్లో బేస్ లైన్ సర్వేతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని, అలాగే డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రమణారావు,పశుసంవర్ధక శాఖ అధికారి అనిరుద్, కేవీకే శాస్త్రవేత్తలు రాజేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "మంత్రి పొంగులేటి శ్రీనన్న" జన్మదిన వేడుకలు

### - నిత్యావసర వస్తువులు పండ్లు పంపిణీ చేసిన - కాంగ్రెస్ నేత "చల్లాకృష్ణ"

**అక్షర కలం/ దానవాయిగూడెం:**

ఖమ్మం నగరంలో మంత్రి "పొంగులేటి శ్రీనన్న" జన్మదిన వేడుకలు సందర్భంగా కర్ణ గిరిలో మదర్ తెరిసా ఫౌండేషన్ లో 59 వ, డివిజన్ "కాంగ్రెస్ నేత చల్లా కృష్ణ" వృద్ధులకు పండ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు, మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు సందర్భంగా దానవాయిగూడెంలో మెయిన్ రోడ్ లో శ్రీనన్న కటౌట్లు, పెక్సీలు, హూ ర్డింగులు, పెట్టి ఘనంగా పుట్టినరోజు సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా "చల్లా కృష్ణ" మాట్లాడుతూ "మంత్రి పొంగిలేటి శ్రీనన్న" మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకు న్నారు ఈ కార్యక్రమంలో దానవాయిగూడెం ప్రజలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





# ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారభించారు.పోలీసులు వినియోగించేఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండీలర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.

# టార్పలిన్ పట్టాలు కప్పే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**అక్షరకలం సూర్యాపేట**



మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అర్వపల్లి, వేల్పుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉన్నందున రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పొలాలు కోయకుండా రైతులు సహకరించాలని, అలాగే ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యపు రాశులపై నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఉంచాలని సూచించారు. డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్,ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఓ గణేష్, ఎ ఈ ఓ సత్యం, ఏ పి ఎం రాంబాబు, సెంటర్ ఇంచార్జి విజయ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్ : 28.**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందనీ నారాయణ పేట ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వింజమూరు దామోదర్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే నవంబర్ 1వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం..



**అక్షర కలం ప్రతినిధి**

మాజీ మంత్రివర్యులు ,సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యులు టి. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, హరీష్ రావు కుటుంబానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# శోకతప్త హృదయులైన హరిశ్ రావు ను వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలిపిన మంత్రి దామోదర:

**హైదరాబాద్: అక్టోబర్ 28, ( అక్షర కలం) :**

మహాప్రస్థానంలో జరిగిన హరీశ్‌రావు గారి తండ్రి సత్యనారాయణ గారి అంత్యక్రియల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు పాల్గొన్నారు. సత్యనారాయణ గారి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని మంత్రి ప్రార్థించారు. శోకతప్త హృదయులైన హరీశ్‌రావును, వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి, వారికి సానుభూతి తెలిపారు.



## ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు

# బోధించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### విద్యార్థుల ప్రతిభకు ఫిదా

### విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంస.

**అక్షరకలం సూర్యాపేట**






ఆయనకు చదవంటే ప్రాణం. విద్యార్థులు అంటే ఇష్టం. ఆయన జిల్లాకే బాస్ . అయితేనేం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు. ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .ఆయన ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందడు. చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. "ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి .ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది. ఎప్పటికీ ఇలాగే బోధించండి. మంచి పేరు తెచ్చుకోండి" అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్న లను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన వెంకన్న ఉన్నారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకు

# సమరశీల పోరాటాలు

### హమాలి లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**అక్షరకలం నల్లగొండ**



కార్మికుల సంక్షేమం కోరే, హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో విలేకరుల సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరిగిన హమాలీ ఫెడరేషన్ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన 4 లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక శాఖ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని%ఓ% ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణానికి రాష్ట్రం ఐదు లక్షలు కేంద్రం ఐదు లక్షలు 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ పోరాటాలు నిర్వహించాలని తీర్మానాలు చేయడం జరిగింది అని తెలిపారు. నూతన కమిటీ... గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, తిరుపతి రామ్మూర్తి, అవుత సైదులు, పల్లె నగేష్, గుణగంటి రామచంద్రం, కత్తుల యాదయ్య, కామల్ల గురవయ్య, దుబ్బ బుర్రయ్య ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, కానుగు లింగస్వామి, మల్లు గౌతమ్ రెడ్డి, జిట్టా నగేష్, రొండి శ్రీను తాడువాయి రాములు, ఎడవల్లి ఏసుబ్, కోశాధికారి భీమగాని గణేష్, ప్రచార కార్యదర్శి ముడావత్ రవి నాయక్, మరో 38 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28:**



ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను రోడ్లు భవనాల శాఖ డిఈ సజ్జత్ భాషా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర కలం సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో,బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధికారులు భాద్యతతో నిజాయితీగా,నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మంచిగా సేవ చేయాలని కోరారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తదుపరి విజిలెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామరావు,విజిలెన్స్ అధికారులు దశరథ,రాంబాబు, జిల్లా అధికారులు హాజరైనారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955